మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

19.03.2025
బుధవారం Wednesday
సంపుటి (Volume): 09
సంచిక (Issue) : 335
పేజీలు : 8
Pages : 8
Published from : Karimnagar

## పటిష్టంగా ఢిల్లీ బౌలింగ్ లైనప్
ఈ సీజన్ లో టైటిల్ పై ఢిల్లీ ఆశలు




07

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

హైడ్రా పేరుతో వసూళ్ల దందా
పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు : మాజీమంత్రి కేటీఆర్



అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకు పడ్డారు కేటీఆర్.

03



# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

## ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

### దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
### ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

**ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.**

**హైదరాబాద్, జనతా న్యూస్:** బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు

మిగతా 2 లో




## కాంగ్రెస్ ఎల్లప్పుడూ బీసీలవైపే..

బీసీ లెక్కల కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా
రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో బిల్లు చేశాం
కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలనుకునే వారి ట్రాప్‌లో పడొద్దు
బీసీ సంఘాల నేతలతో సీఎం రేవంత్

02

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం



03

## కుంభమేళా విజయవంతం సరే..
తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ
ప్రధాని మోడీపై విపక్షనేత రాహుల్ విసుర్లు



03

## ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం
అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం కీలక భేటీ



03

## స్టాక్ మార్కెట్‌లో పాజిటివ్ సెంటిమెంట్
లాభాలతో ముగిసిన మార్కెట్లు

## ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్



03

భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు
సభా హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే
ఆంధ్రా జలదోపిడీతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీటి సమస్య
చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం
భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం
సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ





02

# పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు

వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కేసు
సుప్రీం ధర్మాసనం ముందుకు విచారణ
సంసిద్ధత వ్యక్తం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
తదుపరి విచారణ జూలై 28కి వాయిదా




02



## యాదగిరిగుట్టకు ధర్మకర్తల మండలి

8మంది సభ్యులతో బోర్డు ఏర్పాటు
అసెంబ్లీలో మంత్రి కొండా సురేఖ వెల్లడి

**హైదరాబాద్,జనతా న్యూస్:** యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. 18 మంది సభ్యులతో వైటీ-డీ బోర్డు ఉంటుందని

మిగతా 2 లో



# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

చర్చల లేని రోజే కెసిఆర్ వచ్చి వెళతారు
మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు
దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు

04

## ట్రిపుల్ ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ
రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి



## కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

ఎపి, తెలంగాణ పిటిషన్లపై సుప్రీం విచారణ
రెండు వారాల్లో కౌంటర్ వేయాలని నోటీసులు




.. వివరాలు 3లో

## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత



03

రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు
బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి



# కిలాడీ లేడీ అరెస్టు
## విచారణలో బయటపడ్డ ఘోరాలు

కిలాడీ లేడీని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆ లేడీ చేసిన అరాచకాలకు పోలీసులే అవాక్కయ్యారు. కొద్ది రోజుల క్రితం ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి.

02

## 44 ఏళ్ల క్రితం దళితుల ఊచకోతలో కీలక తీర్పు
ముగ్గురికి మరణశిక్ష విధించిన జిల్లా కోర్టు

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక


# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు

అండగా ఉంటోంది. దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.



## కాంగ్రెస్ ఎల్లప్పుడూ బీసీలవైపే..

రాష్ట్రంలోని బీసీల లెక్కతేల్చడం కోస మే స్థానిక ఎన్నికలు వాయిదా వేశామని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశా రు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంటుందని, పీసీసీ అధ్యక్షులుగా పని చేసిన వారిలో ఎక్కువ మంది బీసీలే ఉన్నా రని చెప్పారు. బీసీ బిల్లుకు ఆమోదం తెలిపి న నేపథ్యంలో అసెంబ్లీలోని సీఎం చాంబర్లో ఇవాళ ముఖ్యమంత్రిని కలిసిన బీసీ సంఘాల నాయకులు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ.. అభినందనలు తనకు కాదని రాహుల్గాంధీకి అందించాలని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా ఇచ్చిన కులగణన హామీ మేరకే అమలు చేశామని చెప్పారు. కులం ముసుగులో రాజకీయం గా ఎదగాలని అనుకునే వారి ట్రాప్లో పడ వద్దని ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులకు సీఎం సూచించారు. ఈ సర్వేను తప్పుపడితే నష్టపోయేది మీరేనని, పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యా యం చేసుకున్నవారవుతారని చెప్పారు. హక్కుల సాధన కోసం మీరే నాయకత్వం వహించాలని, తాను మద్దతుగా నిలబడతా ని భరోసా ఇచ్చారు. ఈ కులగణన పునాది లాంటిదన్నారు.

**కులగణన ఓ మైలురాయి..**

కులగణన చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఇందులో తాము భాగ స్వాములవడం గర్వంగా ఉందని సీఎం పేర్కొన్నారు. కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశామన్నారు. రాజకీయపరమైన రిజర్వేషన్లు, విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లు లు శాసనసభలో ఆమోదించుకున్నట్లు చెప్పారు. జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుందన్నారు. మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చిందని, కానీ తమ సర్వే ద్వారా 56.36 శాతంగా తేల్చామన్నారు.

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

**హైదరాబాద్, మార్చి 18 :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ను ముందుగా కేబినెట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై బడ్జెట్కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

### నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం

### భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం

### సునీతా విలియమ్స్‌కు మోదీ లేఖ



**న్యూఢిల్లీ,మార్చి 18 :** భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

# కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

### లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ,మార్చి 18 :** కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమపవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా 45 రోజుల పాటు యావత్ ప్రపంచం ఆశ్చర్య పోయే రీతిలో జరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26తో ముగిసిన ఈ మహా సంరంభంలో ఏకంగా 66 కోట్ల మంది పాల్గొన్నారు.

# కుంభమేళా విజయవంతం సరే..

### తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ

### ప్రధాని మోడీపై విపక్షనేత రాహుల్ విసుర్లు



**న్యూఢిల్లీ,మార్చి 18 :** మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకభవీస్తామన్నారు. కానీ తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిదని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు- ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళ నిర్వహించారు. ఈ మహాకుంభమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. దీంతో మంగళవారం లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. మహాకుంభమేళ విజయవంతమైందన్నారు. అందుకు యూపీ ప్రజలతోపాటు ప్రభుత్వాన్ని ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్ అంటే ఏమిటనేది ఈ మహాకుంభమేళ ద్వారా మరోసారి ప్రపంచానికి నిరూపితమైందన్నారు. జనవరి 29వ తేదీన మౌని అమావాస్య. ఈ నేపథ్యంలో కోట్లాది మంది ప్రజలు పుణ్య స్నానమాచ రించేందుకు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు భక్తులు మరణించగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం మహాకుంభమేళలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్‌కు భారీగా భక్తులు చేరుకున్నారు. ఆ సమయంలో సైతం తొక్కిసలాట జరిగింది. ఆయా ఘటనల్లో మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించ లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు.

# యాదగిరిగుట్టకు ధర్మకర్తల మండలి



మొదటి పేజీ తరువాయి

చెప్పారు. బోర్డు పదవీకాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు ఛైర్మన్, సభ్యులకు ఎలాంటి జీత భత్యాలు ఉండవన్నారు. వైటీడీ బోర్డు కూడా విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చన్నారు. దీనికి ఆ స్వేచ్ఛ ఉంటుందన్నారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద విద్యా సంస్థలను స్థాపించవచ్చని కూడా అన్నారు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారానే జరుగుతుంది. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారు. గతంలో యాదగిరిగుట్టలో భక్తులకు సరైన వసతులు లేవు. ఈ ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి వసతులు కల్పించింది. ఇంకా మెరుగు పరిచేందుకే యాదగిరిగుట్ట పాలక మండలి ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. సమర్థమైన పాలక మండలిని నియమించి యాదగిరిగుట్ట క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఏడాదికి రూ.100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలన్నీ దేవాదాయశాఖ పరిధిలోకి వస్తాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## 44 ఏళ్ల క్రితం దళితుల ఊచకోతలో కీల్క తీర్పు

### ముగ్గురికి మరణశిక్ష విధించిన జిల్లా కోర్టు

**లక్నో,మార్చి18 :** దాదాపు 44 ఏళ్ల క్రితం జరిగిన 24 మంది దళితుల ఊచకోత కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ క్రమంలో ముగ్గురికి మరణశిక్ష పడింది. ఈ కేసులో ముగ్గురు నిందితులకు జిల్లా కోర్టు మరణశిక్ష విధించింది. 1981 నవంబర్ 18న దేహులిలో జరిగిన ఈ ఘోర ఘటనలో మొత్తం 24 మంది దళితులు హత్యకు గురయ్యారు. మరణించిన వారిలో ఆరు నెలల, రెండు సంవత్సరాల

వయస్సున్న పిల్లలు కూడా ఉన్నారు. ఈ హత్య కేసులో 17 మంది నిందితులుగా ఉన్నారు. అయితే వీరిలో 14 మంది మరణించారు. తాజాగా ఈ కేసు విచారణ జరిపిన కోర్టు రామ్‌సేవక్ (70), కప్తాన్ సింగ్ (60), రాంపాల్ (60) అనే ముగ్గురు నిందితులను దోషిగా తేల్చి, వారికి మరణశిక్షను విధించింది. ఈ శిక్ష మాత్రమే కాదు, కోర్టు అదనంగా రూ.50,000 జరిమానా కూడా విధించింది. 1981 నవంబర్ 18న, ఉత్తరప్రదేశ్ దేహులి గ్రామంలో నిందితులు పోలీసు యూనిఫాంలో ఉండగా, దళితులను బందిపోట్లుగా మార్చి విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. వీరిలో 17 మంది పోలీసు యూనిఫాంలో ఉన్న వారే పాలుపంచుకున్నారు. దీనిపై న్యాయవాది రోహిత్ శుక్లా మాట్లాడుతూ, ఈ ఘటన ఒక చారిత్రక మరణహోమంలా ఉందని పేర్కొన్నారు. దేహులిలో దళితులు వ్యవసాయ పనులకు సంబంధించిన పనులు చేసుకునే వారు. వారి జీవనం సాదాసీదాగా సాగిపోతుండగా, ఈ ఘటన జరగడం నేరమైన చర్యగా పేర్కొన్నారు. ఈ ఘటన కేవలం హత్యగా కాకుండా, ఒక సామాజిక హింసగా కూడా నిలిచిందన్నారు న్యాయవాది. నిందితుల మొత్తం 17 మందిలో, 14 మంది ఇప్పటికే మరణించినట్లు- తెలిపిన కోర్టు, మిగిలిన ముగ్గురికి మాత్రం మరణశిక్ష విధించారు. ఈ దళిత హత్యా కేసులో ప్రతి ఒక్కరి పాత్ర కూడా వివిధ కోణాలలో చర్చకు వస్తోంది. దేహులిలో జరిగిన ఈ ఘోర ఘటన తీర్పు ఆలస్యంగా వచ్చినా కూడా చివరకు న్యాయం జరిగిందని పలువురు అంటు-న్నారు. ఈ కేసులో 1981నాటి హత్యలపై 302 (హ), 307 (హత్యాయత్నం), 396 (దోపిడీతో హ) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

# కిలాడీ లేడీ అరెస్టు

### విచారణలో బయటపడ్డ ఘోరాలు

**వరంగల్,మార్చి18 :** కిలాడీ లేడీని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆ లేడీ చేసిన అరాచకాలకు పోలీసులే అవాక్కయ్యారు. కొద్ది రోజుల క్రితం ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తు మందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన ఆ లేడీ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. సోషల్ మీడియాలో అట్రాక్షన్ కోసం ఫోటోలతో పాటు వీడియోలు పెడుతూ పలువురిని ఈ ముఠా తమ వైపుకు తిప్పుకుంది. మైనర్ బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించేవారు. వరంగల్ పరిధిలో పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి.. వారికి దగ్గరవుతూ ఆ అమ్మాయిలను యువకులకు ఎరగా వేసి.. వచ్చే డబ్బులతో ఈ ముఠా జల్సాలు చేస్తున్నారు. అయితే కిలాడీ లేడీకి డబ్బులు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారు. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలేసి వెళతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ.. బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలతోపాటు పక్క జిల్లాలకు కూడా తరలించినట్లు సమాచారం. అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఓ బాలిక మిస్సింగ్‌తో ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకువెళ్లిందని, ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చినట్లు తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు లేడీ గ్యాంగ్ చేస్తున్న అరాచకాలు తెలిసాయి. ఆమెతోపాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన తమకు ఎన్నో సంచలన విషయాలు వెలుగుచూశాయని పోలీసులు చెబుతున్నారు.

## పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు

**న్యూఢిల్లీ,మార్చి18 :** భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన 48 గంటల్లోపు పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతం డేటాను తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఈసీని ఆదేశించాలని 2019లో టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, ఎన్జీఓ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ రెండు పిటిషన్లపై మంగళవారం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పోల్ ప్యానెల్ తరపున సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఫిర్యాదును చర్చించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సమావేశమయ్యారని.. పిటిషనర్లు ఆయనను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ధర్మాసనానికి తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి ఈసీ సిద్ధంగా ఉందన్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉందన్న ఈసీ వాదనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. 10 రోజుల్లోగా పోల్ ప్యానెల్ ముందు తమ అభిప్రాయాలను తెలియజేయాలని పిటిషనర్లకు సూచించింది. అనంతరం ఈ పిటిషన్ల తదుపరి విచారణను జూలై 28కి వాయిదా వేసింది.

# ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్

**భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు**
**సభా హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే**
**ఆంధ్రా జలదోపిడీతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీటి సమస్య**
**చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్,మార్చి 18 :** శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుందని విమర్శించారు. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. ఆంధ్ర జలదోపిడీ కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? క్వశ్చన్ అవర్ మ్యాండేటరీ. జీరో అవర్ పెట్టకపోయినా, కనీసం క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఓటరు కార్డుతో ఆధార్ అనుంధానం

## అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం కీలక భేటీ

**న్యూఢిల్లీ,మార్చి 18 :** ఓటరు జాబితాల తయారీలో అక్రమాలు జరిగాయంటూ విపక్షాలు తీవ్రస్థాయితో విమర్శిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానంపై కీలక ప్రకటన చేసింది. ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ అనుసంధాన పక్రియ చేపట్టనున్నట్లు- తెలిపింది. ఇందుకోసం యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ- ఆఫ్ ఇండియా, ఈసీ సాంకేతిక నిపుణుల మధ్య త్వరలోనే చర్చలు ప్రారంభం అవుతాయని ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బిర్ సింగ్ సందు, వివేక్ జోషీలు మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేచర్ కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్, ఐటీ- శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవోతో పాటు- ఈసీ సాంకేతిక నిపుణులతో సమావేశమై చర్చించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం.. భారతీయ పౌరులకు మాత్రమే ఓటు- హక్కు ఉంటు-ంది. అయి-ంతే, ఆధార్ కేవలం వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారించగలిగే పత్రం. అందువల్ల ఓటర్ల గుర్తింపు కార్డు (ఈఒఈ)ని ఆధార్‌తో అనుసంధానించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనలు, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చేయాలని ఈ భేటీ-లో నిర్ణయించారు. ఇందులో భాగంగా యూఐడీఏ, ఈసీ -టె-క్నికల్ నిపుణుల మధ్య చర్చలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది.

# తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

## శాసనమండలిలో మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్,మార్చి 18 :** ప్రస్తుతం తాగునీటి సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని మంత్రి సీతక్క తెలిపారు. నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. మంగళవారం శాసన మండలిలో ఆమె మాట్లాడారు. భూగర్భ జలవనరులను కూడా సిద్ధంగా ఉంచామని, నీటి సరఫరాను అనునిత్యం పరిశీలిస్తున్నామని, నీటి సమస్యలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు- చేశామని వివరించారు. వేసవిలో నిరంతరం తాగునీటి కోసం రిజర్వాయర్ల నుంచి నీటిని సరఫరా చేస్తామని, నీటి సరఫరా అవసరాలకు 2024 జనవరి నుంచి ఇప్పటివరకు రూ.298 కోట్లు- మంజూరు చేశామన్నారు. 34 భారీ తాగునీటి సరఫరా పథకాల కోసం రూ.745 కోట్లు- కేటాయించామని, గ్రామాల్లో నీటి అవసరాల కోసం రూ.175 కోట్లతో ప్రతిపాదనలు పంపామని సీతక్క ప్రకటించారు.

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

**హైడ్రా పేరుతో వసూళ్ల దందా**
**పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు : మాజీమంత్రి కేటీఆర్**



**హైదరాబాద్,మార్చి18 :** అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

**కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు**

కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

# తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

**రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు**
**బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి**



**న్యూఢిల్లీ,మార్చి18 :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు. బ్రిటీ-ష్ కాలంలో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.715 కోట్లు-, హైదరాబాద్ స్టేషన్‌కు రూ.327 కోట్లు- కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోని ఏడు జిల్లాలను కవర్ చేస్తూ 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, ఏపీతో కలుపుకొని తెలుగు రాష్ట్రాలకు 13 వందే భారత్ రైళ్లను కేంద్రం కేటాయించిందన్నారు. ఇందిరా గాంధీని గెలిపించి పార్లమెంట్‌కు పంపిన మెదక్ నియోజకవర్గానికి కూడా మోదీ సర్కార్ మూడు రైల్వే స్టేషన్లు కేటాయించిందని తెలిపారు.

# ట్రిపుల్ ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ

## రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి



**హైదరాబాద్,మార్చి18 :** ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్ మెంట్ చేసి కేంద్రానికి పంపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ గురించి కేంద్రమంత్రి గడ్కరీతో పలుమార్లు చర్చలు జరిపామని అన్నారు. ఆర్ఆర్ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వాళ్ల మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. భూసేకరణకు సంబంధించి సహకరించాలని కోరుతున్నానని వెల్లడించారు. భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు చేస్తామన్నారు. అధికారులపై దాడులు చేయించి అభివృద్ధిని అడ్డుకోవద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికే కేంద్రమంత్రి గడ్కరీని పలుమార్లు కలిసి చర్చించామని, మరో రెండు నెలల్లో అనుమతులు వస్తాయని అన్నారు. మూడు,నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తామని అన్నారు.

# మూసీ పునరుజ్జీవనంపై వెనకడుగు లేదు

## మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం



**హైదరాబాద్,మార్చి18 :** మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎవరికైనా అపోహలుంటే నివృత్తి చేస్తామని చెప్పారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంపై శాసనమండలిలో సభ్యులు మహేశ్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. మూసీ ఒడ్డున ఉంటున్న పేదలు, మధ్య తరగతి ప్రజల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వాళ్లు ఇతరులను నమ్మి మోసపోయారని గుర్తించి వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు- చేస్తున్నం. తెలిసి తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు. తెలియకుండా ఇబ్బంది పడుతున్న వారికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. గంగానది, సబర్మతి నది పునరుజ్జీవం కార్యక్రమానికి ఇచ్చినట్లు- మూసీ నదికి కూడా నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే అనేక సార్లు సీఎం కూడా కోరారని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం గుజరాత్, యూపీలపై చూపిస్తున్న ప్రేమ తెలంగాణ రాష్ట్రంపై చూపించడం లేదని విమర్శించారు. ప్రజలకు కాలుష్యం లేని నీళ్లు, గాలి అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ విషయంలో విపక్షాలు మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తామన్న మంత్రి, రాజకీయాలు చేయొద్దని సూచించారు.

# కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

**ఎపి, తెలంగాణ పిటిషన్లపై సుప్రీం విచారణ**
**రెండు వారాల్లో కౌంటర్ వేయాలని నోటీసులు**




**న్యూఢిల్లీ,మార్చి 18 :** కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీ-సులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.

# స్టాక్ మార్కెట్‌లో పాజిటివ్ సెంటిమెంట్

## లాభాలతో ముగిసిన మార్కెట్లు

**న్యూఢిల్లీ,మార్చి 18 :** భారత వాణిజ్య లోటు మూడేళ్ల కనిష్టానికి చేరడం, వరుస నష్టాల నేపథ్యంలో చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా మారడంతో మదుపర్లు మళ్లీ కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. సోమవారం లాభాలు అందుకున్న దేశీయ సూచీలు మంగళవారం కూడా అదే జోరును చూపించాయి. చైనా తీసుకుంటున్న ఉద్దీపన చర్యలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరచడంతో ఆసియా మార్కెట్లు భారీ లాభాలను ఆర్జించాయి. అదే బాటలో సెన్సెక్స్, నిఫ్టీ కూడా కదలాడాయి.సోమవారం ముగింపుతో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 500 పాయింట్ల లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా మెటల్, ఐటీ-, ఫైనాన్స్ స్టాక్స్ భారీ లాభాలను ఆర్జించాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 75 వేలను దాటింది. చివరకు సెన్సెక్స్ 1,131 పాయింట్ల లాభంతో 75, 301 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 3251 పాయింట్ల లాభంతో 22, 834 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో పేటీ-ఎమ్, పీబీ ఫిన్-టె-క్, జొమాటో, ఐఐఎఫ్ఎల్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఛంబల్ ఫెర్టిలైజర్స్, బజాజ్ ఫిన్‌సెర్వ్, భారతీ ఎయిర్-టె-ల్, పిడిలైట్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1055 పాయింట్లు- ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 960 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.57 గా ఉంది.

# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

**చర్చల లేని రోజే కెసిఆర్ వచ్చి వెళతారు**
**మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు**
**దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు**



**వరంగల్,మార్చి18 :** గత పదేళ్లు దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉన్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3 లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. గత ప్రభుత్వం కమిషన్ల కోసమే తాపత్రయపడింది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు- ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమిషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్షయం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే ÷తులకు ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్షయమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిప్టుతో ఆపరేట్ చేసినా 60-70 వేల ఎకరాల ఆయకట్టు-కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరందుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మార్చి19 న దేవాదుల రావాలనుకున్నాం కానీ..బడ్జెట్ ఉండటంతో ఇవాళే వచ్చామన్నారు. హనుమకొండ జిల్లా దేవన్నపేట దగ్గర దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నాకు ఎవరి సలహాలు అవసరం లేదు

**నేను సీనియర్‌ని.. నాకు ఎలా మాట్లాడాలో తెలుసు : దానం నాగేందర్**



**హైదరాబాద్,మార్చి18 :** తాను సీనియర్ ఎమ్మెల్యేని, తనకి ఏం మాట్లాడాలో తెలుసని అన్నారు. ఏం మాట్లాడాలో తనకి ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అనేక సందర్భాల్లో క్యాంపు ఆఫీస్‌కు స్థలం కావాలని విజ్ఞప్తి చేశానని.. తన విజ్ఞప్తి పక్కన పెట్టి వేరే వేరే ఆఫీస్‌కు శంకుస్థాపన చేశారని అన్నారు. అందుకే శిలాఫలకం కూలగొట్టినట్లు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కాలనీలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులు కానీ పోలీస్ అధికారులు కానీ పట్టించుకోవటం లేదని అన్నారు. సోషల్ మీడియాకు భయపడి వెంటనే రెస్పాండ్ అయ్యే అధికారులు ఎమ్మెల్యే ఫిర్యాదుకు స్పందించటం లేదని సభలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. 'నాకు సంబంధించి.. నా క్యాంప్ ఆఫీసు గురించి గత పదిహేను నెలల నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము అడిగిన క్యాంప్ ఆఫీసు గురించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వద్ద సమాచారం లేదని తెలిపారు. ఇది ఆశ్చర్యకరమే. మా నియోజకవర్గం రోడ్ నెంబర్ 10లో ఈద్గా గ్రౌండ్ ఉందని.. ఆ గ్రౌండ్ ఒక సబ్‌స్టేషన్ గురించి ల్యాండ్ అలాట్‌మెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రంజాన్ నడుస్తోంది. ఈద్గా గ్రౌండ్‌లో నాకు క్యాంప్ ఆఫీసుకు స్థలం ఇవ్వమంటే ఐడెంటిపై చేయలేకపోయారు. సబ్ స్టేషన్‌కు నా ప్రమేయం లేకుండానే శంకుస్థాపన చేశారన్నారు. నా రెగ్యులర్ స్టైల్‌లో శిలాఫలకాన్ని పలగొట్టాను' అని అన్నారు. 'నేను మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాన చేసి ఈడబ్ల్యూఎస్ కాలనీ కట్టించానని, కానీ ఆ కాలనీలో ఓ వ్యక్తి.. కొందరికి డబ్బులు ఇచ్చి అక్కడి ఇళ్లను లాక్కున్నాడన్నారు. దాదాపు ఆరు ఫ్లోర్లతో ఇళ్లు కట్టాడని.. ఈ విషయంపై జోనల్ కమిషన్‌కు ఫిర్యాదు చేశాను. ఎమ్మార్వో, తహశీల్దార్, డీసీకి విషయాన్ని తెలియజేశాను. అయినప్పటికీ యాక్షన్ తీసుకోలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను.. ఇది నా బాధ్యత' అని ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడించారు.

## మంత్రి పదవి రేసులో నేను ఉన్నా : ఎమ్మెల్యే బాలు నాయక్



**హైదరాబాద్,మార్చి 18 :** మంత్రి పదవిపై దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ నోరు విప్పారు. తాను కూడా మంత్రి పదవికి పోటీలో ఉన్నానని బాలు నాయక్ పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీలో బాలు నాయక్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఇప్పటి వరకు తమ సామాజిక వర్గానికి చోటు లభించలేదని తెలిపారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా కేబినెట్‌లో మా వాళ్లు లేరు అనే అసంతృప్తితో తమ సామాజికవర్గం వారు ఉన్నారన్నారు. కేసీఆర్ హయంలో మా సామాజిక వర్గానికి కేబినెట్‌లో స్థానం లభించిందని అన్నారు. తమ సామాజిక వర్గానికి కేసీఆర్ ఎక్కడా అన్యాయం చేయలేదు.. అయినా కాంగ్రెస్ పార్టీకి లంబాడీలు ఓట్లు వేశారు అని బాలు నాయక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటి వరకు లంబాడీలకు మంత్రి పదవి దక్కలేదన్నారు. అధిష్టానం, సీఎం రేవంత్ మంత్రి పదవి విషయంలో సానుకూలంగా ఉన్నారని,మా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. నేను కూడా పోటీలో ఉన్నా. నాకు డిప్యూటీ స్పీకర్, మావాళ్లకు ఇంకో ఏదో పదవి ఇస్తే కాదు.. కేబినెట్‌లో బెర్త్ కావాలని డిమాండ్ ఉంది. మైదాన ప్రాంతాలకు చెందిన ఏ గిరిజన నాయకుడికి కూడా మంత్రి పదవి దక్కలేదు అని బాలు నాయక్ తెలిపారు.

## మేడిగడ్డపై డ్రోన్ ఎగరవేత కేసు

**కెటిఆర్ పిటిషన్‌పై విచారణ..తీర్పు రిజర్వ్**

**హైదరాబాద్,మార్చి18 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిఫై చేసిందని కేటీఆర్ తరపు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్షల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీ-ఆర్ న్యాయవాది చెప్పారు. సాక్షియులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారం

**హబీబ్‌నగర్ కానిస్టేబుల్ కిరణ్ గౌడ్‌పై కేసు**

**హైదరాబాద్,మార్చి18 :** నిజ జీవితంలో ఓ కానిస్టేబుల్ బెట్టింగ్ యాప్స్ కారణంగా ఇబ్బందుల్లో పడ్డాడు. ఇప్పుడు ఉద్యోగం కూడా పోయే పరిస్థితి వచ్చింది. హబీబ్‌నగర్ పీఎస్‌లో పనిచేస్తున్న కిరణ్ గౌడ్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అది కూడా యూనిఫామ్ వేసుకుని మరీ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అంతటితో ఆగకుండా టెలిగ్రామ్ ఛానల్‌లో బెట్టింగ్ యాప్స్ టిప్స్ కూడా చెప్పటం మొదలెట్టాడు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసింది. కిరణ్ గౌడ్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.తెలంగాణ పోలీసు శాఖ బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం మోపుతోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన సోషల్ మీడియా ఇన్స్‌ఫ్ల్యూఎన్సర్లపై కేసులు నమోదు చేస్తోంది. తాజాగా 11 మంది ఫేమస్ సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. హర్షసాయి, యాంకర్ శ్యామల, విష్ణుప్రియ, సుప్రీత,హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజలపై పోలీసు కేసు నమోదైంది. వీరందరిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలియరావాల్సి ఉంది. బెట్టింగ్ యాప్స్ విషయంలో సజ్జనార్ చాలా సీరియస్‌గా ఉన్నారు. ట్విటర్ ద్వారా అందరి గుట్టు- బయటపెడుతూ ఉన్నారు. కొద్ది రోజుల క్రితం హర్షసాయికి సంబంధించిన ఓ వీడియోను తన అకౌంట్లో పెట్టారు. హర్షసాయిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు అన్యాయం



**నాటి నుంచి నేటి వరకు**
**మారని కాంగ్రెస్ తీరు**
**బీసీ బిల్లుపై కాంగ్రెస్ పార్టీని**
**ఎండగంటిన ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్,మార్చి18 :** బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్సీ కవిత ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు. కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదన్నారు.. వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారని తెలిపారు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారని తెలిపారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదని ప్రశ్నించారు ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. బీసీ వర్గీకరణ కోసం మోదీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు..? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు..? నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి అని కవిత డిమాండ్ చేశారు. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు..? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు..? ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవు. న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిప్రాయం. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేది. మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23 శాతం ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50 శాతం జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15 శాతం మాత్రమే సంపద ఉంది ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది అని కవిత అన్నారు. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారన్నారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారు. ఆర్థిక స్వతంత్రం, అధికారం, ఆత్మగౌరవం కోసం బీసీలంతా పోరాటం చేస్తున్నారన్నారు. అనేక బీసీ కులాలు దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తుండడం ఆందోళనకరమని అన్నారు. సంచార జాతుల వారి పిల్లలకు విద్య విషయంలో ఎంతో ఆవేదన కలుగుతుందని కవిత అన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రేసులో "కుందనపల్లి"?

**రిజర్వేషన్ అనుకూలిస్తే మునిసిపల్ ఎన్నికల బరిలో కుందనపల్లి గీత?**
**దమ్మక్కపేట రూపురేఖలు మారుస్తా: చిర్రాకుంట ను ఎస్సారెస్పీ కాలువ నుండి నీళ్ళు తెస్తా**
**బిజెపి నేత రవీందర్ రెడ్డి**

(కోరెం సుధాకర్ రెడ్డి జనతా న్యూస్ ప్రతినిధి హుజురాబాద్)

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ మున్సిపాలిటీ 9 వ వార్డు (దమ్మక్కపేట) నుండి బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలవాలని, తద్వారా చైర్మన్ పదవిని ఎలాగైనా కైవసం చేసుకోవాలని "కుందనపల్లి" కుటుంబం వ్యూహం రచిస్తున్నట్టు తెలుస్తోంది. 2019 లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో దమ్మక్కపేట కేంద్రంగా ఉన్న 9 వ వార్డు జనరల్ స్థానం అయింది. ఇక్కడి బిజెపి నాయకుడు కుందనపల్లి రవీందర్ రెడ్డి మహిళ అభ్యర్థి గా తన సతీమణి సతీమణి గీత ను బరిలో దింపారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి చేతిలో 19 ఓట్ల తో ఓటమి చెందారు. కానీ ఈసారి ఎలాగైనా ఇక్కడినుండే కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని రవీందర్ రెడ్డి భావిస్తున్నట్టు తెలుస్తోంది. పట్టణంలో బీజేపీకి మంచి పట్టుంది. గత ఎన్నికల్లోను చెప్పుకోదగ్గ సీట్లను ఆ పార్టీ సంపాదించింది. 2021 లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో, 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పట్టణంలో మొదటి స్థానంలో నిలిచింది. దీనితో బీజేపీ బలం పట్టణంలో అన్ని వార్డుల్లో పెరిగింది. ఈ కారణంగా అర్థ బలం, అంగ బలం ఉన్న రవీందర్ రెడ్డి గత కొద్దిరోజులుగా గ్రామంలో నే మకాం వేసి కౌన్సిలర్ స్థానం కైవసం చేసుకోవాలనే ప్రయత్నాలు ప్రారంభించారు. పట్టణంలో మొత్తం 30 వార్డులు ఉన్నాయి. అన్ని వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను బరిలో దింపి వారి గెలుపుకు అన్ని రకాలుగా సహకారం అందించి, చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునే వ్యూహం చేస్తున్నారు. 2019 కి ముందు దమ్మక్కపేట్, ఇప్పల్ నర్సింగపూర్, కొత్తపల్లి గ్రామాలు మున్సిపాలిటీ లో విలీనం అయ్యాయి. మునిసిపాలిటీలో విలీనం అయినప్పటికీ అభివృద్ధి అంతంత మాత్రంగానే జరిగింది. దమ్మక్కపేట్, కేసీ క్యాంప్ ప్రాంతాల్లో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. వరంగల్ – కరీంనగర్ జాతీయ రహదారిపై ఈ గ్రామం ఉండడంతో శరవేగంగా అభివృద్ధి జరిగేందుకు అవకాశాలు ఉన్నాయి. దమ్మక్కపేట్ సమీపంలో నుండి వరంగల్ కరీంనగర్ హైవే నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. హుజురాబాద్ పట్టణంలో తాగునీటి నీటి సమస్య పెద్దగా లేదు. కానీ దమ్మక్క పేట లో తాగు, సాగు నీటి ఎద్దడి ప్రతి వేసవిలో ప్రజలు రైతులు ఎదుర్కొంటున్నారు. ఇందుకుగాను దమ్మక్కపేటలోని చిర్రాకుంట ను ఎస్సారెస్పీ కాలువ ద్వారా నింపేందుకు పైపు లైన్ నిర్మాణానికి రూ.16 లక్షలు మంజూరయ్యాయి. ఈ పనిని టెండర్ ద్వారా దక్కించుకొని పూర్తిచేసేందుకు రవీందర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. 2019 లో కౌన్సిలర్ గా ఓడిన సానుభూతి, చైర్మన్ రేసులో ఉండే విధంగా పట్టణంలో అన్ని వర్గాలతో మంచి సంబంధాలు నెరిపేందుకు ఆయన ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ ను బట్టి సతీమణి గీత ను బరిలో దింపే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

**బీజేపీ నుండి బరిలో ఉంటా : రవీందర్ రెడ్డి**

రాబోయే హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుంటుందని, మునిసిపాలిటీపై కాషాయ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ నేత కుందనపల్లి రవీందర్ రెడ్డి అన్నారు. దమ్మక్కపేట కేంద్రంగా ఉన్న 9 వ వార్డులో స్వల్ప ఓట్లతో గతంలో ఓటమి చెందామని, వచ్చే ఎన్నికల్లో రిజర్వేషన్ ను అనుసరించి కౌన్సిలర్ గా బరిలో ఉంటామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో బలమైన కేడర్ బిజెపి పార్టీకి ఉందని గుర్తు చేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఈసారి బిజెపిని కోరుకుంటున్నారని అన్నారు. ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి తన సత్తా చాటిందని అన్నారు. యువత, మహిళలు, రైతులు బిజెపిని కోరుకుంటున్నారని, ముఖ్యంగా పట్టణ ఓటర్లు విద్యావంతులని, వారంతా బిజెపికి అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మునిసిపాలిటీని కైవసం చేసుకునేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తమ పార్టీకి ఉన్నాయని, సైనికుల్లా పనిచేసే కార్యకర్తలు ఉన్నారని ఆయన అన్నారు.

## ఎమ్మార్పీఎస్ దీక్షకు విపక్షాల మద్దతు

**దీక్షా శిబిరంలో కూర్చున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.**



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన దీక్ష మంగళవారం ఏడో రోజుకు చేరుకుంది, దీక్షకు సంఘీభావంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మండల బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి దీక్షా శిబిరంలో కూర్చున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం మాదిగ జాతికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూచించారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ మాదిగ సోదరుల కోసం ప్రభుత్వంపై న్యాయ–పోరాటానికి సిద్ధమని పేర్కొన్నారు. మరోపక్క బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు,రాష్ట్ర కిషన్ సేల్ కార్యదర్శి కర్వేద మైపాల్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న నిరసనకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ మాదిగ జాతికి బిజెపి పార్టీ మద్దతు ఉంటుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంతరం జాతి అభివృద్ధికి కృషి చేస్తారని , రాష్ట్ర ప్రభుత్వం భే షరతుగా రిజర్వేషన్ బిల్లు చట్టం అయ్యాకే ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టి మాదిగ సోదరులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో మాదిగ సోదరుల తరపున బిజెపి పార్టీ న్యాయపోరాటానికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, టౌన్ అధ్యక్షులు వంగల నరేష్, లింగాల బాబు, బిజెపి నాయకులు బోయినపల్లి అనిల్ రావు, బుర్ర మల్లేశం గౌడ్, సాన వేణు, సంఘ రవి, గైని రాజు, కొత్తపేట రామచంద్రం, దొడ్ల ప్రశాంత్, బుర్ర క్రాంతి కుమార్ గౌడ్, పులి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం

**- గీకురు రవీందర్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**



జనత న్యూస్, చిగురుమామిడి:శాసన సభా సమావేశాల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ ప్రవేశ పెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల తెలంగాణ బీసీ సమాజం హర్షాన్ని వెలిబుచ్చుతోందని... బీసీ బిల్లు ఆమోదం పట్ల సంతోషాన్ని తెలియ పరుస్తూ చిగురుమామిడి మండల కేంద్రములో కాంగ్రెస్ మండల పార్టీ, బీసీ సంఘాల నాయకులు స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ... కామారెడ్డి తీర్మానానికి కట్టుబడి బీసీ కుల గణన చేపట్టి బీసీ లకు 42శాతం రిజర్వేషన్ పెంచుతూ ప్రవేశ పెట్టిన బిల్లు దేశ చరిత్రలోనే చరిత్రత్మాక ఘట్టమని అన్నారు. బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి అంశాల్లో అభ్యున్నతి చెందుటకు ఈ బీసీ బిల్లు దోహదపడుతుందని ఆయన అన్నారు. విద్యా, ఉద్యోగాల పరంగా మరియు రాజకీయంగా స్థానిక సంస్థల్లో వార్డు మెంబర్ నుండి నగర మేయర్ వరకు వివిధ ప్రజా ప్రదినిధుల ప్రాతినిధ్యములో 42శాతం రిజర్వేషన్ కోసం రెండు బిల్లులు ప్రవేశ పెట్టడం కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం కేబినెట్ సమావేశంలో సబ్ కమిటీ మొదలు, 160కోట్ల బడ్జెట్టు కేటాయింపు, కుల గణన, డెడికేషన్ కమిటీ ఏర్పాటు, లక్ష మంది అధికారులతో 50 రోజుల పాటు కుల గణన, 70 ప్రశ్నలతో అభిప్రాయ సేకరణ అంతా శాస్త్రీయ పద్ధతిలో చేపట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదములు తెలిపారు. అలాగే కేంద్రంలో కూడా 2/3 మెజారిటీతో ఆమోదం పొందెలా రాష్ట్ర బిజెపి నాయకులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ పొన్నం సంపత్, పూదరి వేణుగోపాల్ గౌడ్, పీచు మల్లా రెడ్డి, కోనేటి రాములు, బెజ్జంకి అంజయ్య. పొలు శ్రీనివాస్, దులుమిట్ట నరసింహారెడ్డి, పిట్టల రాజు, జీల సంపత్, పెసరి శ్రీనివాస్. సంపత్ రెడ్డి. భగవాన్ ప్రసాద్, శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాం

**బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



వరంగల్, జనతా న్యూస్: బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు, ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని ఆయన ప్రకటించారు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఇదే సమయంలో ఈ బిల్లు కు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పైన అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు.

# పొన్నంకు భాధ్యత లేదా...?

**మహనీయుల చరిత్రను కనుమరుగు చేయకండి**

**కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు**



**తిమ్మాపూర్, జనతా న్యూస్ :** కరీంనగర్ జిల్లాకు సింహద్వారం, కూత వేటు దూరంలో ఉన్నటువంటి తిమ్మాపూర్ మండల కేంద్రం లో గల ఆర్టిసి బస్టాండ్ ముందర నెలకొల్పిన మహనీయుల విగ్రహాలు తొలగించాలని, గత 9 రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నా స్పందించకపోవడం పై స్థానికుడైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు భాధ్యత లేదా? అంటూ కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలకు మద్దతుగా మంగళవారం బీజేపీ జిల్లా పార్టీ పక్షాన హాజరైన సునీల్ రావ్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ వ్యవస్థ కు మూలమైన అంబేద్కర్, తొలి ఉప ప్రధాని జగ్జీవన్ రాం ల విగ్రహలను నెలకొల్పి రెండేళ్లు దాటుతున్నా కూడా అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించడం చాలా శోచనీయమన్నారు. మహనీయుల విగ్రహలు నెలకొల్పడమంటే వారి చరిత్ర ను భావితరాలకు తెలపడమేనని అన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో చోట్ల మహనీయులకు సంబందించిన విగ్రహాలను పార్టీలకతీతంగా ఏర్పాటు చేసామని తెలిపారు. కానీ తిమ్మాపూర్ మండలం లో ఏర్పాటు చేసిన విగ్రహా విషయంలో గత ఎమ్మెల్యే, అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ విగ్రహల ముసుగులు తొలగించడంలో అశ్రద్ధ వహించడం చాలా భాదాకరమన్నారు. ముసుగులు తొలగించాలని పార్టీలకతీతంగా జేఏసి ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం అభినందనీయమన్నారు. బీజేపీ పక్షాన పూర్తి మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. ముసుగులు తొలగించడం లో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూర్తి భాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పరిధిలోని అంశం కాదంటే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేసారు. మాజీ సర్పంచ్ దన్నమనేని నర్సింగ రావ్, బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ ఎంపీటీసి ఎడ్ల జోగిరెడ్డి, పలు పార్టీల నాయకులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, వేల్పుల రవీందర్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, గడ్డం అరుణ్, కామెర శ్రీనివాస్, నేదునూరి గంగరాజం, సముద్రాల లక్ష్మణ్, ఉప్పులేటి రాజు, కామెర వెంకటేష్ లు సంఘీభావం ప్రకటించగా, జేఏసి నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి, మాతంగి శంకర్, దుండ్ర రాజయ్య, వంతడుపుల సంపత్, కనకం రాములు, బోయిని కొమురయ్య, మేడి అంజయ్య, పార్నంది జలపతి, ఎలుక అంజయ్య, సంగుపట్ల మల్లేశం, కోయడ మురళి, వేల్పుల మల్లయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పిట్టల మహేష్, సునీల్ రెడ్డి, మల్లేశం గౌడ్, గొల్ల గణేష్, ఇనుకొండ సంపత్, పాములగారి రాజ్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మీ తప్పులను మాపై రుద్దే ప్రయత్నం మానుకోండి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి**



జనత న్యూస్ బెజ్జంకి : మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గుండారం గ్రామంలో మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ, బురద జల్లె ప్రయత్నం చేశారని బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణతో కలిసి మంగళవారం రంగనాయక సాగర్ ప్రాజెక్టు నుండి వచ్చే ఎస్ 5 కాలువ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలతో ప్రజలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తప్పు త్రోవ పట్టిస్తున్నారని, వాస్తవంగా గత మీ ప్రభుత్వంలో పది సంవత్సరాల కాలంలో ఇట్టి ఎస్ 5 కెనాల్ కు ఎలాంటి పర్మిషన్ లేకుండా, ల్యాండ్ యాక్టివేషన్ కూడా చేయకుండా కాలయాపన చేసి, ఈరోజు పొలాలు ఎండుతున్నాయి , ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదం అన్నట్లు ప్రచారం చేస్తున్నారు, ముమ్మాటికి ఈ పాపం మీ బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ఇదే గుండారం గ్రామంలో అన్నపూర్ణ ప్రాజెక్ట్ నుండి వచ్చే డి7 కాలువ నుండి మీరు మీ ఫామ్ హౌస్ లోకి అక్రమంగా నీళ్లు తీసుకొని పోయింది వాస్తవం కాదా? మీ ఫామ్ హౌస్ లోని పొలాలు పారుతలేవా! ఆ నీళ్లను ఎక్క చెరువుకి మళ్లీస్తే రైతులకు మేలు జరుగుతుండే, కానీ మీరు మీ స్వార్థమే ఆలోచించి మీ ఫామ్ హౌస్ కి మళ్ళించారు. ఇప్పుడు రైతులపై ప్రేమ ఉన్నట్లు రైతులను తప్పు ద్రవ పట్టిస్తూ , కపట ప్రేమ చూపిస్తున్నారని దుయ్యబట్టారు. ఎల్ఓసి లు, సీఎంఆర్ఎఫ్ చెక్కులపై ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఎల్ఓసిలు ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే ఇస్తారన్న విషయాన్ని మాజీ ఎమ్మెల్యే తెలుసుకోవాలని, అలాగే సిఎంఆర్ఎఫ్ చెక్కులపై సరైన అవగాహనతో మాట్లాడాలని సూచించారు. తప్పుడు ఆరోపణలతో అబద్దాన్ని నిజం చేయలేరని, ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో తప్పొప్పులను వాళ్లే నిర్ధారిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి జనగం శంకర్, బీసీ సెల్ అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకటి రాములు, ఏఎంసి డైరెక్టర్ బండిపెల్లి రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల నరసయ్య, నాయకులు ఇప్కిల్ల ఐలయ్య, బోనగం రమేష్ గౌడ్, పుల్లపోచయ్య, వెలగంటి శ్రీనివాస్ రెడ్డి, కోరుకొప్పుల సంపత్ గౌడ్, శెట్టి రాజు, ఎలకంటి తిరుపతిరెడ్డి, బండిపెల్లి నరేష్ గౌడ్, రొడ్డ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ "పాటి మీద ఆంజన్న" ఆలయానికి భక్తుల విరాళం



హుజురాబాద్, మార్చి 18 జనతా న్యూస్: హుజురాబాద్ పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన పాటి మీద ఆంజనేయస్వామి ఆలయానికి భక్తులు విరాళాలు అందించారు. ముసుకు సుష్మిత – శ్రీకాంత్ రెడ్డి ( ఎన్ఆర్ఐ ) దంపతులు రూ. 20 వేల విలువైన దీపపు చెమ్మలను ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, విరాళం అందించిన కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ భక్తుల సహాయ సహకారాలు దేవాలయ అభివృద్ధికి తోడ్పడతాయని, మరింత మంది భక్తులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ చైర్మెన్ గందె శ్రీనివాస్, ఐదో వార్డ్ తాజా మాజీకౌన్సిలర్ అపరాధ ముత్యం రాజు ఆలయ అర్చకులు తిరుమల్, ప్రదీప్ పాల్గొన్నారు.

## తాగుబోతు భర్తకు కౌన్సెలింగ్ ఇచ్చిన వన్ టౌన్ ఎస్సై రాజన్న



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ తెలంగాణ చౌక్ లో ఓ చేతిలో సంచి, మరో చేతిలో చంటిపాప ను వేసుకొని జోరు ఎండలో ఓ మహిళ ఏడుస్తూ కనిపించింది. ఏంటమ్మా అని ఆరా తీస్తే... తన భర్త తాగి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నాడని, ఇంటికి రమ్మంటే రాకుండా తమను రోడ్డుపై నిల్చోబెట్టాడంటూ బోరున ఏడుస్తూ చెప్పుకొచ్చింది. అయితే ఇది గమనించిన విధి నిర్వహణలో ఉన్న వన్ టౌన్ ఎస్సై రాజన్న, మహిళతో మాట్లాడారు. అక్కడే ఉన్న మహిళ భర్తను పిలిపించుకొని అతనికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం ఎండలో ఇబ్బంది పడుతున్న మహిళను, ఆ చంటి బిడ్డను ఆటో లో ఎక్కించి తమ ఇంటికి పంపించారు. ఎస్సై రాజన్న స్పందించిన తీరుకు అక్కడున్న వారందరు హర్షం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్వి నాయకుల అరెస్ట్



జనత న్యూస్ బెజ్జంకి: ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఇచ్చిన అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతారు అన్న ముందస్తు సమాచారంతో, మండల బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు అరెస్టు చేసి మంగళవారం స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మండల విద్యార్థి నాయకుడు బిగుల్ల మోహన్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, వెంటనే స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన ఉద్యమాన్ని ఉ ధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన నాయకులు బిగుల్ల మోహన్, చేతవేణి మహేష్, కల్లూరి అజయ్, బోనగిరి నవీన్, కత్తి అనిల్ తదితరులు ఉన్నారు.

## ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వండి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారం శ్రీనివాస్**



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండలం రేగులపల్లి గ్రామంలో ఎండిన రైతుల వరి పొలాలను సిపిఎం మండల కార్యదర్శి తిప్పారం శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటడంతో ఒక్క రేగులపల్లి గ్రామంలోనే సుమారు 200 ఎకరాల వరి పంట ఎండిపోయిందని, మండలం మొత్తం రైతుల పరిస్థితి ఇదే అని, క్షేత్రస్థాయిలో అధికారులు పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వానికి స్పష్టమైన నివేదిక సమర్పించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎండిన పంట పొలాలను పరిశీలించి రైతులకు ఎకరాకు ప్రభుత్వం నుండి 50 వేల నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రైతు ఉద్యమాలు సిపిఎం పార్టీ ఉదృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు లింగంపల్లి మల్లేశం, బండ మహేందర్, భూపతి శ్రీకాంత్, సంఘ హరీష్, కుంభం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న కారు

**ఒకరికి తీవ్ర గాయాలు**

హుజురాబాద్ మార్చి 18 జనతా న్యూస్: హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులో వరంగల్ కరీంనగర్ రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం కరీంనగర్ నుండి హుజురాబాద్ వైపు వెళ్తున్న కారు తుమ్మలపల్లి వద్ద మోటార్ సైకిల్ పై వెళ్తున్న బాణాల బక్కి రెడ్డిని ఢీకొంది. తీవ్రంగా గాయపడిన బక్కి రెడ్డిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు సంఘటనపై విచారణ చేపట్టారు.



మానేరు
# జనత
తెలుగు దినపత్రిక · ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
Regional
బుధవారం 19 మార్చి 2025


# త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ నీటి సరఫరా పనులు చేపట్టాలి**
**త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల, మార్చి 18: వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా త్రాగు నీటి సరఫరా, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, సమస్యాత్మక ప్రాంతాలు , సమ్మర్ యాక్షన్ ప్లాన్ తదితర అంశాలను కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించే అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, జిల్లాలో తక్కువగా త్రాగునీరు అందుతున్న గ్రామాలు, భూగర్భ జలాలు తగ్గడం వల్ల అధికంగా పైప్ లైన్ నీటి పై ఆధార పడటం వంటి పలు కారణాలవల్ల నీటి ఇబ్బందులు వచ్చే ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను పకడ్బందీగా చేపట్టాలని, గ్రామాలలో వెంటనే చేపట్టాల్సిన చర్యల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

సిరిసిల్ల జిల్లాకు సంబంధించి మిడ్ మానేర్, అప్పర్ మానేర్ నుంచి త్రాగు నీరు వేములవాడ లోని గుర్రంవాని పల్లి 120 ఎం.ఎల్.డి, గంభీరావు పేట్ మండలంలోని కోలమడ్డి 7 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుంచి 300 ఆవాసాలు ( 271 రూరల్, 29 అర్బన్) నీటి సరఫరా జరుగుతుందని అన్నారు. వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా లోని 75 జనావాసాలలో కొన్ని ప్రాంతాలలో త్రాగు నీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.

మండలంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రైవేట్ పంప్, బోరు బావులను హైరింగ్ కు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు వచ్చే ప్రాంతాలను గుర్తించి అక్కడ స్థానికంగా ఇతర నేటి సరఫరా సోర్స్ లను గుర్తించాలని అన్నారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ వేరే మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృథాను నివారించాలని అన్నారు.

సమస్యాత్మక ఆవాసాల పరిధిలో హ్యాండ్ పంపు, బోర్ బావులు వివరాలు సేకరించాలని అన్నారు. పబ్లిక్ వాటర్ సప్లై పరిధిలో మరమ్మత్తుకు గురైన పాత పంపుల మరమ్మత్తు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వేములవాడ సిరిసిల్ల పట్టణాలలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ గ్రిడ్ నుంచి అవసరమైన నీరు రాని పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈ ఈ లు జానకి శేఖర్ రెడ్డి డి రాము ఏఈలు ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు సమ్మయ్య అన్వేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ వేదికగా మరిన్ని టోర్నమెంట్లు జరగాలి

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్**
**హుజురాబాద్లో ముగిసిన హాకీ టోర్నమెంట్..**
**బహుమతులు ప్రదానం చేసిన ప్రణవ్**




హుజురాబాద్ మార్చి 18 జనతా న్యూస్: హుజురాబాద్ క్రీడాకారుల పుట్టినిల్లు అని, ఇక్కడ 60 కాలంలో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న హాకీ టోర్నమెంట్ మంగళవారం సాయంత్రం ముగిసింది. చివరి రోజున జరిగిన మ్యాచ్ లో మెదక్, నిజామాబాద్ జట్లు తలపడగా మెదక్ జట్టు విజేతగా నిలిచింది. నిజామాబాద్ జట్టు రన్నరప్ గా, హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వొడితల ప్రణవ్ గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ వేదికగా అనేకరకమైన క్రీడా టోర్నమెంట్లు జరగాలని, రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విద్యా, వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, మైదానాలకు సరిపడా నిధులు కేటాయిస్తామని తెలిపారు. హాకీ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ప్రణవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికలె లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పనిచేయాలి.

**స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతి పై విచారణ జరిపించాలి**
**సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి**




కరీంనగర్, జనతా న్యూస్: రానున్న కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటె%శీ%దుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని,కరీంనగర్ కార్పొరేషన్ లో గత పాలక వర్గం హాయంలో జరిగిన స్మార్ట్ సిటీ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగాయని వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించాలని సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున సిపిఐ కరీంనగర్ నగరంలోని సిపిఐ శాఖ కార్యదర్శుల సమావేశం పైడిపల్లి రాజు అధ్యక్షతన బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగరంలోని 60 డివిజన్లలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త శాయశక్తుల కృషి చేయాలని ఆయన కోరారు. గతంలో పార్టీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని గత వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేయాలని వాడల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. నగరంలో పేదలు ఇండ్లు లేక చాలామంది గుడిసెల్లో, కిరాయి ఇండ్లలో ఉంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పుతూ కాలం వెల్లదిస్తుందని వెంటనే ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

చాలామంది పేదలకు రేషన్ కార్డు లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వ నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. నగరంలో ఇప్పటికీ చాలామందికి 500 రూపాయల గ్యాస్ పథకం అమలు కావడం లేదని, 200 యూనిట్ల లోపు కరెంటు ఫ్రీ కూడా అమలు జరగడంలేదని అర్హులైన పథకాలు అందని ప్రజలందరినీ సమీకరించి భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. నగరంలో ఎక్కడ చూసినా రోడ్లు,పుట్ పాత్ లు అక్రమలకు గురవుతున్నాయని మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం పలు రోడ్లలో శంకుస్థాపనలు చేసిందని ఏళ్లు గడుస్తున్న వాటికి నిధులు రాక మధ్యలోనే ఆగిపోయాయని వెంటనే ఆగిపోయిన పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శులుపైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ,న్యాలపట్ల రాజు,నలువాల సదానందం, సాయివేణి రాయమల్లు, చెంచలమురళి, కసి బోజుల సంతోష్ చారి, గామినేని సత్తయ్య, టి.సదయ్య, జి. సాంబరాజు, టీ. సంపత్ తదితరులు పాల్గొన్నారు

# జీవవైవిధ్యం నేటి తక్షణావసరం

**పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకల పాత్ర కీలకం**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, జనతా న్యూస్: మంగళవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ పిచ్చుకల దినం 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై, మాట్లాడుతూ పిచ్చుకలు పర్యావరణ మిత్రులని తెలిపారు. నేడు జీవవైవిద్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పర్యావరణ పరిరక్షణలో, జీవవైవిద్యం కాపాడడంలో పిచ్చుకల పాత్ర కీలకమని, పిచ్చుకలు పర్యావరణానికి స్నేహితులుగా ఉపయోగపడుతూ మానవులకు ఎంతో మేలు చేస్తున్నాయని వారు తెలిపారు. కేవలం పిచ్చుకలనే కాదు మనతోపాటు ప్రకృతిలోని అన్ని జీవరాశులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పెద్ద ప్రాణులు చిన్న ప్రాణులు అనే అంతరం లేకుండా అన్ని ప్రాణులను కాపాడుకోవడమే అసలైన మూల సూత్రంగా కార్యక్రమాలను చేపట్టుకోవాలని, దీనివలన విద్యార్థుల్లో ప్రతి ప్రాణిని కాపాడుకోవాలనే భావన పెంపొందుతుందని తెలిపారు.

పిచ్చుకలు ఐకమత్యంగా ఉంటూ మనుషులకు గొప్ప సందేశాన్ని అందిస్తున్నాయని అన్నారు. పిచ్చుకల వంటి తదితర జీవులు లార్వాలను తిని జీవవైవిద్యానికి తోడ్పడుతూ ఆహార గొలుసు సమతుల్యంగా ఉండడానికి మూలం ఈ ప్రకృతిలోని చిన్న జీవులని వారన్నారు.

చిన్నప్పటినుండే విద్యార్థులకు పర్యావరణ స్పృహ కలిగించాలని ఉపాధ్యాయులను కోరారు.

విద్యార్థులు తయారు చేసిన పోస్టర్, చిత్రలేఖనం ఆకట్టుకున్నాయని, అధిక సంఖ్యలో పిచ్చుక గూళ్ళ తయారీని చేసి వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులని అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మనిషి స్వార్థాన్ని తగ్గించుకోవాలని, చిన్న చిన్న ప్రాణులను సైతం కాపాడుకొని వాటి ద్వారా పర్యావరణ పరిరక్షణ చేసుకుంటూ దేశ సుస్థిరాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రకృతిని కాపాడితే అది మనలను రక్షిస్తుందని వారు తెలిపారు.

సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ చిత్రలేఖనం, పోస్టర్ తయారీ, పిచ్చుక గూళ్ళ తయారీ పోటీలకు వివిధ పాఠశాలల నుండి 201 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఈ కార్యక్రమం 10వ తరగతి పరీక్షల దృష్ట్యా మార్చి 20 కి బదులు ఈ రోజున నిర్వహించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, గాజుల రవీందర్, కె.ఎస్. అనంతాచార్య, వంతడ్పుల ఆంజనేయులు, డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు

.గెలుపొందిన విద్యార్థుల వివరాలు

చిత్రలేఖన పోటీలు
కె.అక్షయ్, జి హెచ్ ఎస్ (ఓల్డ్) కరీంనగర్.
ఎస్.జ్ఞానతేజస్విని, ఆల్ ఫోర్స్ జెన్ నెక్స్ట్ కరీంనగర్.
పి.సాయిగణేష్, జెడ్పిహెచ్ఎస్ బూరుగుపల్లి.

పోస్టర్ తయారీ పోటీలు
కె.మణివర్ణిక, జడ్.పి.హెచ్.ఎస్ తాడికల్
బి.పావని,జెడ్ పి హెచ్ ఎస్ (గర్ల్స్) హుజురాబాద్
టి.రిషిత, కేజీబీవీ, సైదాపూర్ .

పిచ్చుక గూళ్ళ తయారీ పోటీలు
విష్ణుగుప్త, జి హెచ్ ఎస్ రాంనగర్.
టి.రాజు ,జెడ్పిహెచ్ఎస్ (బాయ్స్) జమ్మికుంట,
ఎస్.శ్రీచైతన్య, జెడ్ పి హెచ్ ఎస్, జూబ్లీ నగర్....

తదనంతరం గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ చేత బహుమతుల ప్రధానం చేయడం జరిగింది..

# కొత్తపల్లి పోలీసుస్టేషన్ ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**శిక్షణలో భాగంగా కొత్తపల్లి పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ. మూడునెలల పాటు కొనసాగనున్న ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి.**



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ. ప్రొబెషనరీ ఐపీఎస్ వసుంధర ఫౌరెబి ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




కరీంనగర్, జనతా న్యూస్: ఉద్యోగులు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్లో నిర్వహిస్తున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం పరిధిలోని ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని ఆధునికరించారు. ఆధునికరించిన ఈ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు రోజువారి కార్యకలాపాల్లో ఉపయోగపడే ఆధునిక అంశాలను శిక్షణలో చేర్చాలని అన్నారు. నోటింగ్, డ్రాఫ్టింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, పెన్షన్ రూల్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రతి ఉద్యోగికి తెలిసి ఉండాలని అన్నారు. కొంతమందిని ఎంపిక చేసి ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడే వీడియో ఎడిటింగ్, ఫోటోషాప్ వంటి వాటిపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. కరీంనగర్ ట్రైనింగ్ సెంటర్ కి పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుండి కూడా ఉద్యోగులు శిక్షణకు హాజరవుతున్నందున అంతర్గత ఫిర్యాదుల కమిటీ గురించి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా యూత్ కోఆర్డినేటర్ రాంబాబు, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

# సాగునీటిపై.. అసెంబ్లీలో గళమెత్తిన కౌశిక్

హుజురాబాద్ మార్చి 18 జనతా న్యూస్: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం అసెంబ్లీలో తన గళాన్ని గట్టిగా వినిపించారు. హుజురాబాద్ నియోజకవర్గం లో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువ కింద ఉన్న ఆయకట్టుకు సాగు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి సాగునీరు అందించాలని దండం పెట్టి అడుగుతున్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆయన హుజురాబాద్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన ప్రస్తావించారు. నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, అంబాల, శనిగరం, గూనిపర్తి, మాదన్నపేట్, లక్ష్మీపూర్, గోపాల్పూర్ తదితర గ్రామాలకు సాగునీరు అందక వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని అన్నారు. ఆయకట్టుకు వెంటనే నీళ్లు అందించాలని అనేకసార్లు ఇరిగేషన్ సి.ఈ, డీ. ఈ దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేదని అన్నారు. డిబిఎం 21, 22, 23, 24 ద్వారా పొలాలకు నీళ్లు అందించాలని ఆయన అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల నగురం, నాగారం, ఇల్లంతకుంట మండలం బూజునూరు, సీతంపేట పాతర్లపల్లి, మర్రివానిపల్లి, భోగంపాడుకు సాగునీరు అందడం లేదని, 29 ఎల్ ద్వారా గ్రామాలకు నీళ్లు అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కల్వల ప్రాజెక్టు కింద 6 నుండి 7 వేల ఎకరాల ఆయకట్టు వీణవంక మండలం కిందికి వస్తుందని, దాని పునరుద్ధరణకు డిపిఆర్ కూడా సిద్ధమై ఉందన్నారు . ప్రాజెక్టు పునరుద్ధరించాలని ఇరిగేషన్ మంత్రికి కూడా విన్నవించుకోవడం జరిగిందని, గత అసెంబ్లీలో చెప్పి సంవత్సరం గడిచినా ఇప్పటివరకు దానిపై స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఇటీవల స్టేషన్ ఘన్పూర్ కు ముఖ్యమంత్రి 800 కోట్లు కేటాయించారని, ఆ ప్రకారంగానే హుజురాబాద్ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించాలని అన్నారు. ప్రతి ఎమ్మెల్యేకు మనసులో ఇదే ఉందని, దీనిపై దృష్టి సారించి అన్ని నియోజకవర్గాలకు రూ.1000 కోట్లు అభివృద్ధి పనుల నిమిత్తం ఇవ్వాలని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల హుజురాబాద్ కు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని ప్రకటించారని కానీ ఇప్పటివరకు చేయలేదని గుర్తు చేశారు. రుణమాఫీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి పదేపదే మాట్లాడుతున్నారని, హుజురాబాద్ నియోజకవర్గం లోని 107 గ్రామాల్లో ఏ గ్రామానికైనా 100% రుణమాఫీ అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో సవాల్ విసిరారు.

# పటిష్టంగా ఢిల్లీ బౌలింగ్ లైనప్

## ఈ సీజన్ లో టైటిల్ పై ఢిల్లీ ఆశలు




ఐపీఎల్ లో ప్రారంభంనుంచి ఆడుతున్న కొన్ని జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. ఆరంభంలో ఢిల్లీ డేర్ డెవిల్స్ గా బరిలోకి దిగి, మధ్యలో క్యాపిటల్స్ గా పేరు మార్చుకుంది. పేరు మారినా, జట్టు రాత మారలేదు. 17 ఏళ్ల ప్రస్థానంలో ఢిల్లీ కేవలం ఒక్కసారి మాత్రమే ఫైనల్స్ కు చేరింది. 2020 సీజన్లో ఫైనల్లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయింది. ఇక ఈ ఏడాది మరింత చాలెంజింగ్ గా ఆ జట్టుకు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. విధ్వంసక ప్లేయర్ రిషభ్ పంత్, అటు కెప్టెన్సీ నుంచి , ఇటు జట్టు నుంచి వైదొలిగాడు. అతని స్థానంలో స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను కెప్టెన్ గా నియమించింది. అయితే అంతగా అనుభవం లేని అక్షర్ ఈ సీజన్ లో ఎలా నెట్టుకొస్తాడో చూడాలి. అయితే అతనికి డిప్యూటీగా బాగా అనుభవం ఉన్న సౌతాఫ్రికా మాజీ ఫాఫ్ డుప్లెసిస్ ఉండటం ప్లస్ పాయింట్. అనాదిగా ఢిల్లీ బ్యాటింగ్ కు పెట్టింది పేరు. ఆస్ట్రేలియన్ యువ ఓపెనర్ జాక్ ఫ్రేసర్ మెక్ గర్క్, కేఎల్ రాహుల్, డుప్లెసిస్ లతో బలంగా ఉంది. కన్సిస్టెన్సీకి వీరు చిరునామాగా ఉంటారు. అయితే అనుభవం లేని మిడిలార్డర్ ఢిల్లీకి బలహీనతగా మారింది. అభిషేక్ పోరెల్, అశుతోష్ శర్మలతోపాటు అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్ తదితరులు ఉన్నా, తొలి ఇద్దరు అంతగా ప్రూవ్ చేసుకోలేదు. అయితే వారి టాలెంట్ పై ఎలాంటి సందేహం లేదు. అక్షర్, స్టబ్స్ బ్యాటింగ్ లోనూ అదరగొడుతుండటం ప్లస్ పాయింట్. వెటరన్ కరుణ్ నాయర్ కూడా అందుబాటులో ఉన్నాడు. డొమెస్టిక్ లో అద్భుత ఫామ్ ను చాటుకుని అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక విధ్వంసక ప్లేయర్ హేరీ బ్రూక్ టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలగడం మైనస్ పాయింట్. అతని స్థానంలో మరెవరినైనా ఎంపిక చేస్తుందో చూడాలి. ఈ సీజన్ లో ఢిల్లీ తమ బౌలింగ్ లైనప్ ను బలంగా మార్చింది. ఆసీస్ స్పీడ్ స్టర్ మిషెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, ముఖేశ్ కుమార్, నటరాజన్, మోహిత్ శర్మలతో చాలా పటిష్టంగా ఉంది. బౌలింగ్ లో అందరూ నిరూపించుకున్నావారే. మొత్తం మీద ఈ జట్టును అక్షర్ ఈ సీజన్ లో ఎలా నడిపిస్తాడో చూడాలి. ఇక అందరూ అనుకున్నట్లుగా కెప్టెన్ గా కాకపోవడం రాహుల్ మైనస్ పాయింట్. అది తన ఆటపై ప్రభావం చూపించకుండా తను జాగ్రత్త పడాలి. అలాగే తన స్వార్థం కోసం కాకుండా, జట్టు ప్రయోజనల కోసం ఆడాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

డీసీ ప్లేయింగ్ లెవన్ (అంచనా): జేక్ ఫ్రేజర్–మెక్‌గర్క్, కేఎల్ రాహుల్, ఫాఫ్ డు ప్లెసిస్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, మిషెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, ముకేశ్ కుమార్, మోహిత్ శర్మ, టి. నటరాజన్, అశుతోష్ శర్మ, కరుణ్ నాయర్.

## ఐపీఎల్ మ్యాచ్ వీక్షకులకు బంపర్ బొనాంజా

### వీక్షకులకు ఉచిత మెట్రో రైలు రవాణా చెన్నై మెట్రో శాఖ కీలక నిర్ణయం



క్రికెట్ ప్రపంచంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభానికి సిద్ధమైంది. కొన్ని గంటల్లో ఈ మహా క్రీడా సంగ్రామం ప్రారంభం కానుండగా.. మ్యాచ్ వీక్షించే అభిమానులకు బంపర్ బొనాంజా తగిలింది. క్రికెట్ ప్రియులు అతికష్టంగా సంపాదించిన ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించి చెన్నై మెట్రో శాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మ్యాచ్ చూసే ప్రజలందరికీ ఉచిత మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు శుభవార్త వెల్లడించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి ప్రేక్షకుడికి ఉచితంగా మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.తమిళనాడు తరఫున ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. విజిల్ పోడు అంటూ ఎల్లో ఆర్మీ ఐపీఎల్‌లో రచ్చ చేస్తోంది. ఎల్లో ఆర్మీకి తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మరి అలాంటి చెన్నై సూపర్ కింగ్స్ తమపై ఆదరభిమానులు చూపిస్తున్న ప్రేక్షకులకు అదిరిపోయే కానుక అందించింది. మ్యాచ్‌లకు వచ్చే ప్రతి ప్రేక్షకుడికి ఉచిత మెట్రో రైలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఐపీఎల్ సీజన్‌లో ప్రయాణికులందరికీ చెన్నైలో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ మెట్రో సంస్థ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి వీక్షకుడికి చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఐపీఎల్‌లో జరిగే ప్రతి మ్యాచ్ కు వెళ్లే ప్రేక్షకుడికి ఉచిత ప్రయాణం అందించనున్నట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు. మెట్రో స్టేషన్ నుంచి గవర్నర్‌మెంట్ ఎస్టేట్ వరకూ రాను పోను మెట్రో రైలు సేవలు క్రికెట్ వీక్షకులు ఉచితంగా వినియోగించుకోవచ్చు.ఉచిత ప్రయాణ సదుపాయానికి సంబంధించిన కొన్ని నిబంధనలు విడుదల చేసింది. మ్యాచ్‌లు ఉన్న రోజులు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. మెట్రో రైలు సేవలు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. మ్యాచ్ జరిగిన రోజు అర్ధరాత్రి ఒంటి గంట వరకూ మెట్రో సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి మెట్రో రైలు సేవల వేళలను చెన్నై మెట్రో సంస్థ ప్రకటించనుంది.

## రజత్ పటీదార్ ప్రతిభావంతమైన కుర్రాడు

### ఆర్‌సీబీ భవిష్యత్తు అతనే..

### పటీదార్‌పై కోహ్లీ ప్రశంసల జల్లు




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) నయా సారథి రజత్ పటీదార్‌పై ఆ జట్టు మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. రజత్ పటీదార్ ప్రతిభావంతమైన కుర్రాడని కొనియాడాడు. ఆర్‌సీబీ భవిష్యత్తు అతనేనని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ఆర్‌సీబీ.. తమ నూతన సారథిగా యువ ప్లేయర్ అయిన రజత్ పటీదార్‌ను నియమించిన విషయం తెలిసిందే.అప్‌కమింగ్ సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీ సోమవారం.. చిన్నస్వామి స్టేడియంలో అన్‌బాక్స్ ఈవెంట్ నిర్వహించింది. అప్‌కమింగ్ సీజన్‌తో పాటు టీమ్ కాంబినేషన్ గురించి కోహ్లీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ క్రమంలోనే రజత్ పటీదార్‌ను కొనియాడుతూ.. అతనికి మద్దతుగా నిలవాలని ఫ్యాన్స్‌ను కోరాడు. 'రజత్ పాటిదార్ ఓ అద్భుతమైన ఆటగాడు. అతనిపై కీలకమైన బాధ్యతలు ఉన్నాయి. ఆర్‌సీబీని విజయవంతంగా నడిపించడమే కాకుండా అభిమానుల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత ఉంది. ఈ ఫ్రాంచైజీ అతనిపై పెట్టుకున్న ఆశల్ని అతను తప్పక నెరవేరుస్తాడనే నమ్మకం ఉంది. తప్పకుండా ఆర్‌సీబీని గెలుపు బాటలో నడిపిస్తాడు. సారథిగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, ప్రతిభ అతనిలో ఉన్నాయి.'అని విరాట్ కోహ్లీ తెలిపాడు.ఐపీఎల్ 2021లో ఆర్‌సీబీ తరఫున అరంగేట్రం చేసిన రజత్ పటీదార్.. 4 మ్యాచ్‌లు ఆడి 71 పరుగులతో తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ పేలవ ప్రదర్శనతో ఆర్‌సీబీ తర్వాతి సీజన్‌కే అతన్ని వేలంలోకి వదిలేసింది. ఐపీఎల్ 2022 వేలంలో అతన్ని ఏ జట్టు కూడా కొనుగోలు చేయలేదు. దాంతో అన్‌సోల్డ్‌గా నిలిచాడు. అయితే ఐపీఎల్ 2022 సీజన్ ముంగిట ఆర్‌సీబీ తీసుకున్న అనామక ప్లేయర్ లవ్‌నీత్ సిసోడియా గాయపడటంతో అతని స్థానంలో అనూహ్యంగా రజత్ పటీదార్ జట్టులోకి వచ్చాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేయడంతో అతనికి ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ తుది జట్టులో చోటిచ్చింది. రూ. 20 లక్షల కనీస ధరతోనే జట్టులోకి వచ్చిన అతను ఆ సీజన్‌లో 8 మ్యాచ్‌ల్లో 55.50 సగటుతో 333 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలతో పాటు ఓ శతకం సాధించాడు. అది కూడా లక్నో సూపర్ జెయింట్స్‌తో ఎలిమినేటర్ మ్యాచ్‌లో 54 బంతుల్లో 112 పరుగులతో అజేయంగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో సెంచరీ చేసిన తొలి అనామక ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ సెంచరీ ఇన్నింగ్స్ పటీదార్ తలరాతను మార్చేసింది. కానీ గాయం కారణంగా తర్వాతి ఐపీఎల్ 2023 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతనిపై నమ్మకం ఉంచిన ఆర్‌సీబీ అండగా నిలిచింది. ఐపీఎల్ 2024 సీజన్‌లో రీఎంట్రీ ఇచ్చిన అతను 15 మ్యాచ్‌ల్లో 5 హాఫ్ సెంచరీలతో 395 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో ఆర్‌సీబీ అతన్ని రూ. 11 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకుంది. గత సీజన్ వరకు జట్టును నడిపించిన ఫాఫ్ డుప్లెసిస్‌ను వదిలేయడంతో తమ సారథిగా రజత్ పటీదార్‌ను నియమించింది. గాయపడిన ఆటగాడికి రిప్లేస్‌మెంట్‌గా రూ. 20 లక్షల కనీస ధరతో జట్టులోకి వచ్చిన రజత్ పటీదార్.. మెరుగైన ప్రదర్శనతో రూ. 11 కోట్ల ధరను అందుకోవడంతో పాటు ఇప్పుడు ఏకంగా ఆర్‌సీబీ సింహాసనంపైనే కూర్చున్నాడు.




## రేపు ఐపీఎల్ జట్ల కెప్టెన్లతో బోర్డు సమావేశం

ఐపీఎల్ వారంలోకి వచ్చేశాం. ఈనెల 22 నుంచి మెగాటోర్నీ ప్రారంభం కాబోతోంది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ తో ఐపీఎల్ 2025 అధికారికంగా ప్రారంభం కాబోతోంది. అయితే అంతకన్నా ముందే ఈనెల 20న అన్ని జట్ల కెప్టెన్లతో సమావేశాన్ని బీసీసీఐ ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశం బోర్డు హెడ్ క్వార్టర్ అయిన ముంబైలో జరుగుతుంది. క్రికెట్ సెంటర్లో నాలుగు గంటలపాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. తొలి గంటలో ఈ సీజన్ లోని మార్పులు గురించి, ఆ తర్వాత స్పాన్సర్లకు సంబంధించిన కార్యక్రమాలు, ఆ తర్వాత కెప్టెన్లతో ఫొటో షూట్ నిర్వహించనున్నారు. ఇక ఈ టోర్నీలో ఇప్పటికే అన్ని జట్ల కెప్టెన్ల ప్రకటన కూడా పూర్తయ్యింది. చెన్న సూపర్ కింగ్స్ ( కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (రజత్ పాటిదార్), సన్ రైజర్స్ హైదరాబాద్ (పాట్ కమిన్స్), ముంబై ఇండియన్స్ (హార్దిక్ పాండ్యా), గుజరాత్ టైటాన్స్ (శుభమాన్ గిల్), కోల్ కతా నైట్ రైడర్స్ (అజింక్య రహానే), లక్నో సూపర్ జెయింట్స్ (రిషభ్ పంత్), ఢిల్లీ క్యాపిటల్స్ (అక్షర్ పటేల్), రాజస్థాన్ రాయల్స్ (సంజూ శాంసన్), పంజాబ్ కింగ్స్ (కెప్టెన్ శ్రేయస్ అయ్యర్) ఐపీఎల్ 2025లో పాల్గొంటున్నాయి. ఐపీఎల్ షెడ్యూల్ గతంలోనే ప్రకటించారు. ఈసారి 74 మ్యాచ్ లను ఆడనున్నారు. అందులో 12 డబుల్ హెడర్లు అంటే ఒకేరోజు రెండు మ్యాచ్ లు ఉండనున్నాయి. తొలి డబుల్ హెడర్ ఆదివారం జరుగుతుంది. తొలి మ్యాచ్ లో సన్ రైజర్స్, రాజస్థాన్ మధ్య మ.3.30 గం.లకు మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత సా.7.30 గం.లకు చెన్నైతో ముంబై తలపడనుంది. ఆ తర్వాత వైజాగ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ , మార్చి 25న అహ్మదాబాద్ లో గుజరాత్ తో పంజాబ్ ఆడనుంది. లీగ్ దశ ముగిశాక, ఫైనల్ కి వెళ్లే జట్లను నిర్ణయించే క్వాలిఫయర్–1, ఎలిమినేటర్ మ్యాచ్ లను ఈసారి హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ మైదానంలో నిర్వహిస్తున్నారు. మే20న క్వాలిఫయర్–1, తర్వాతిరోజు ఎలిమినేటర్ మ్యాచ్ లను నిర్వహిస్తారు. 23న కోల్ కతాలో క్వాలిఫయర్ –2ను నిర్వహిస్తారు. మే25న కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ఫైనల్ మ్యాచ్ నిర్వహించున్నారు. చెన్నై, ముంబై చెరో ఐదు ట్రోఫీలతో లీగ్ లో అత్యంత విజయవంతమైన జట్లుగా నిలిచాయి. గతేడాది కప్పును కోల్ కతా నైట్ రైడర్స్ గెలుపొందింది. ఫైనల్లో సన్ రైజర్స్ ను ఓడించి మూడోసారి టైటిల్ ను కైవసం చేసుకుంది. ఇక 2016లో చివరిసారి కప్పు గెలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్.. 2018, 2024లో రెండుసార్లు తుదిమెట్టుపై బోల్తా పడింది. దీంతో ఈసారి ఎలాగైనా కప్పు సాధించాలని పట్టుదలగా ఉంది. ఈసారి బ్యాటింగ్ ను మరింత బలంగా మార్చడంతోపాటు, బౌలింగ్ నూ పటిష్ట పరిచింది.

## రోహిత్ శర్మకు నీతా అంబానీ లగ్జరీ కారు గిఫ్ట్!



నీతా అంబానీ.. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. అలానే ఓవైపు రిలయన్స్ ఫౌండేషన్ బాధ్యతలు చూసుకుంటూనే.. మరోవైపు ఫ్రాంచైజీ క్రికెట్ వ్యవహారాలూ చూసుకుంటుంటారు. అలానే పలు సందర్భాల్లో టీమిండియా అపురూప విజయాలను సాధించినప్పుడు, ఆటగాళ్లను అభినందించడంతో పాటు వారికి సత్కారాలు కూడా చేస్తుంటారు. అయితే తాజాగా ఆమె.. భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ సాధించడంతో కెప్టెన్ రోహిత్ శర్మకు అత్యంత ఖరీదైన బుగాటీ కారును బహుమతిగా ఇచ్చినట్లు నెట్టింట్లో ఫొటోలు వైరల్ గా మారాయి.నీతా అంబానీ.. రోహిత్ కు కారు గిఫ్ట్ గా ఇచ్చినట్లు ఫొటోలు చక్కర్లు కొట్టడంతో, క్రికెట్ అభిమానులు ఆ ఫొటోలను మరింత షేర్ చేశారు. కానీ వాస్తవంగా ఆ వార్తలో నిజం లేదని తెలిసింది. ఆ ఫొటోలు పూర్తిగా ఏఐ సాయంతో రూపొందించినవని అని స్పష్టంగా తెలుస్తోంది. ఆ ఫొటోల్లో ఉన్న ముఖాలను చూస్తే అవి ఫేక్ అని అర్థమైపోతుంది. పైగా నీతా అంబానీ ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చినట్లు మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ వార్తలు రాలేదు. రిలయన్స్ నుంచి కూడా ఎటువంటి అధికార ప్రకటన రాలేదు. కాగా, ఈ మధ్య కాలంలో ఏఐ జనరేటెడ్ టూల్స్ ఫ్రీగా భారీగా అందుబాటులోకి రావడంతో.. ఇలాంటి మాయ ఫొటోలు ఎక్కువగా నెట్టింట్లో దర్శనమిస్తున్నాయి. ఇకపోతే.. నీతా అంబానీ యజమానిగా వ్యవహరిస్తోన్న ఐపీఎల్ ముంబయి ఇండియన్స్ టీమ్ కు రోహిత్ శర్మ కెప్టెన్ గా కొంతకాలం ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మాత్రం ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే ముంబయి ఇండియన్స్ లవర్స్ ఫేస్‌బుక్ పేజీ నుంచి ఈ ఖరీదైన కారు గిఫ్ట్‌కు సంబంధించిన ఫొటోలు బయటకొచ్చాయి.

## పాక్ క్రికెట్ గ్రాఫ్ పడిపోతుంది

### ప్రదర్శన క్రమంగా తగ్గుతోంది

### పీసీబీకి ఇంజమామ్ ఉల్ హక్ వార్నింగ్

దాదాపు అన్ని విభాగాల్లోనూ మార్పులు చేసినా పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌కు నిరాశే ఎదురవుతోంది. కెప్టెన్సీ, కోచింగ్, సెలక్షన్ కమిటీ, అడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాల్లో గత రెండేళ్లుగా మార్పులు చేస్తోంది పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అయినా ఫలితాలు అనుకూలంగా రావడం లేదు. ఈ పరిస్థితిపై పీసీబీకి పాక్? మాజీ క్రికెటర్? ఇంజమామ్? ఉల్? హక్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఈ సమస్యకు త్వరలో పరిష్కారం ఆలోచించకపోతే దేశ క్రికెట్ గ్రాఫ్ మరింత దిగజారిపోతుందని హెచ్చరించాడు. " గత రెండేళ్లుగా పాకిస్థాన్ ప్రదర్శన క్రమంగా తగ్గుతోంది. సరైన దిశలో మనం పనిచేయకపోతే మరింత దగజారిపోయే ప్రమాదం ఉంది. మేనేజ్‌మెంట్, కోచ్‌లు, ప్లేయర్లను తరచూ మార్చడం వల్ల సమస్య పరిష్కారం కాదు. మనం ఎక్కడ తప్పు చేస్తున్నామో అని అందరూ కూర్చొని చర్చించాలి. ఇష్టమొచ్చినట్లు మార్పులు చేసే బదులు ఎక్కడ తప్పులు జరుగుతున్నాయో తెలుసుకోవాలి. జట్టులో ప్లేయర్లను ఎప్పటికప్పుడు మార్చడం వల్ల వారికి అవసరమైన కాన్ఫిడెన్స్ రాదు. అలా చేస్తే పరిస్థితి అలాగే ఉంటుంది." అని ఇంజమామ్‌ఉల్ హక్ హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అనుకున్నదొక్కటి అయినది ఒక్కటీ అన్నట్టుగా ఉంది పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పరిస్థితి. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణతో లాభాలు వస్తాయనుకున్న పాక్?కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. టోర్నీ నిర్వహణతో పీసీబీకి రూ.700 కోట్లకు పైగా నష్టం వచ్చినట్లు తెలుస్తోంది. ఖర్చు చేసిన రూ.869 కోట్లలో 85శాతానికి పైగా నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఈ టోర్నమెంట్? మొత్తంలో సొంతగడ్డపై పాకిస్థాన్ ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడగలిగింది. లాహోర్‌లో తన తొలి మ్యాచ్‌లో ఓడిన పాకిస్థాన్ ఆ తర్వాత దుబాయ్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఇక స్వదేశంలో బంగ్లాతో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. గ్రూప్ దశలోనే పాకిస్థాన్ కథ ముగిసింది. టీమ్‌ఇండియా కారణంగా ఫైనల్ మ్యాచ్ కూడా పాక్?లో జరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం రావల్పిండి, లాహోర్, కరాచిలోని స్టేడియాలను పీసీబీ ఆధునీకరించింది. ఇందుకోసం అనుకున్న బడ్జెట్ కంటే 50 శాతం అనదంగా ఖర్చు చేసింది. టోర్నమెంట్? నిర్వహణతో భారీ నష్టాలు రావడం వల్ల పాక్? క్రికెట్ బోర్డు ఖర్చులు తగ్గించుకునే పనిలో పడింది. అందులో భాగంగా జాతీయ టీ20 ఛాంపియన్‌షిప్‌లో ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును 90 శాతం తగ్గించింది. ఆటగాళ్లకు 5–స్టార్ సౌకర్యాలు ఇవ్వకుండా హాస్టల్స్‌లో బస ఏర్పాటు చేసింది పీసీబీ.



## క్రేజీ హీరోయిన్‌కు వాయిదా తిప్పలు

మలయాళ బ్యూటీ మాళవికా మోహనన్ ఇప్పటివరకు తెలుగులో డైరెక్ట్ సినిమా చేసింది లేకపోయినా అమ్మడికి టాలీవుడ్ లో మంచి క్రేజే ఉంది. పలు డబ్బింగ్ సినిమాల ద్వారా మాళవిక తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. మాళవిక కెరీర్ మొదలుపెట్టి పదేళ్లు దాటుతున్నా అమ్మడికి ఆశించిన స్థాయిలో పేరు ప్రఖ్యాతులు రాలేదు.

ఆమె తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన వాళ్లంతా మంచి సక్సెస్ లు అందుకుని కెరీర్ లో ముందుకు దూసుకెళ్తుంటే మాళవిక మాత్రం ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో ఉంది. దానికి కారణం అమ్మడు ఒప్పుకున్న సినిమాలన్నీ ఏదొక కారణంతో వాయిదా పడటమే. మాళవిక కేవలం మలయాళంలో మాత్రమే కాకుండా తమిళ, హిందీ, కన్నడ ఇండస్ట్రీల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది.

కానీ మాళవికాకు ఏ భాషలోనూ సరైన గుర్తింపు దక్కలేదు. సరిగ్గా ఇదే టైమ్ లో అమ్మడికి టాలీవుడ్ నుంచి ఓ బంపరాఫర్ వచ్చింది. అదే మారుతి దర్శకత్వంలో ప్రభాస్ సరసన నటించే ఛాన్స్. ది రాజా సాబ్ మూవీలో మెయిన్ హీరోయిన్ మాళవిక అన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో ఎలాగైనా సక్సెస్ అందుకుని తన సత్తా చాటాలనుకున్న మాళవికకు ఏదొక రూపంలో తనను బ్యాడ్ లక్ వెంటాడుతూనే ఉంది. వాస్తవానికి రాజా సాబ్ సినిమా ఏప్రిల్ 10న రిలీజ్ కావాల్సింది. కానీ ఇప్పుడా సినిమా కూడా టైమ్ కు రిలీజ్ కావడం లేదని టాలీవుడ్ లో చాలా బలమైన న్యూస్ వినిపిస్తోంది. రాజా సాబ్ సినిమాతో హిట్ కొట్టి టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వరుస ఛాన్సులు అందుకుని దూసుకెళ్లొచ్చనుకుంటే ఆ సినిమా వాయిదాతో అమ్మడి ఆశలన్నీ నీరు కారిపోయాయి.

సరే రాజా సాబ్ ఎలాగూ పోస్ట్ పోన్ అవుతుందిలే తమిళంలో అయినా సత్తా చాటుదామనుకుంటే కోలీవుడ్ లో కార్తీతో చేస్తున్న సర్దార్2 కు కూడా వాయిదా తప్పేలా కనిపించడం లేదు. వాస్తవానికి సర్దార్2 ఈ మే నెలలో రిలీజవాల్సింది కానీ ఇప్పుడు షూటింగ్ లో కార్తీకి కాలు గాయమవడంతో వైద్యులు అతనికి విశ్రాంతి సూచించారట. దీంతో అనుకోకుండా సర్దార్2 కు బ్రేక్ పడింది. ఈ రెండే కాదు మాళవిక చేతిలో మోహన్ లాల్ తో కలిసి చేస్తున్న హృదయపూర్వంలో సినిమా కూడా ఉంది. ఇటీవలే సెట్స్ పైకి వెళ్లిన ఈ సినిమా ఆగస్ట్ 25 రిలీజ్ టార్గెట్ గా పెట్టుకుంది. మరి ఈ సినిమా అయినా అనుకున్న టైమ్ కు వస్తుందా లేదా మాళవిక మరి కొంత టైమ్ ఎదురుచూడాల్సిందేనా అన్నది చూడాలి.




## మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.

## వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్

చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com